www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 8 మే 2024 | 8 పేజీలు


వైఎస్ఆర్


అన్నమయ్య

'ఉపాధి'ని నీరుగార్చిన ప్రభుత్వాలు

ఎన్నికల ప్రచారంలో పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల


మట్టి తవ్వుతున్న పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల, అభ్యర్థి జి.చంద్ర

ప్రజాశక్తి-కమలాపురం

ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరు గార్చాయని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. మంగళవారం కమలాపురం నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వ హించారు. యోగి వేమన యూనివర్సిటీ ప్రాంగణంలో ఉపాధి హామీ కూలీలతో కమలాపురం సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి చంద్రతో కలిసి ముఖాముఖి నిర్వహి ంచారు. ఉపాధి హామీ కూలీల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కింద ఎటువంటి వసతుల కల్పన లేదని రోజంతా కష్టపడ్డా రూ.200 కన్నా ఎక్కువ ఇవ్వడం లేదని షర్మిల దృష్టికి కూలీలు తీసుకువచ్చారు. వృద్ధులకు రూ.150 కన్నా ఎక్కువ ఇవ్వడం లేదని తెలిపారు. కూలీలకు భరోసా నింపేం దుకు తాను సైతం పలుగు, పార పట్టి మట్టి తవ్వారు. ఆయా ప్రాంతాల్లో నిర్వ హించిన సభల్లో షర్మిల మాట్లాడుతూ కూలీలకు పనితో పాటు వసతులు లేవ న్నారు. కనీసం మంచినీరు కూడా ఇవ్వడం లేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే ఉపాధి హామీ కూలీలకు రోజు వేతనం రూ.400 ఇస్తామని తెలిపారు. కమలాపురం ఎమ్మెల్యే రవీం ద్రనాథ్‌రెడ్డి జిఎన్ఎస్ఎస్ లక్ష ఎకరాలకు సాగు నీరు ఇస్తామన్నారని, తట్టెడు మట్టి తియ్యలేదని పేర్కొన్నారు. సర్వారాయ ప్రాజెక్టను పూర్తి చేయలేదని తెలిపారు. సర్వారాయ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు ఏమో కానీ... రవీంద్రనాథ్ రెడ్డి చేపల చెరువు, రొయ్యల చెరువుకి నీళ్ళు వస్తున్నాయని తెలిపారు. ఇదేనా రైతుల మీద మీకున్న ప్రేమ అని తెలిపారు. అధికారం ఉన్నది మీ చెరువులు నింపుకోడానికా? అని ప్రశ్నించారు. కడప ఎంపీ అవినాష్‌రెడ్డి స్టీల్ ప్లాంట్ కోసం ఒక్క ఉద్యమం చేయ లేదన్నారు విశాఖ స్టీల్ ఎంత ముఖ్యమో మనకు కడప స్టీల్ అంత ముఖ్యమన్నారు. కడప స్టీల్ ప్లాంట్ వచ్చి ఉంటే లక్ష ఉద్యోగాలు అయినా వచ్చేవని తెలిపారు.


కమలాపురం బహిరంగ సభలో మాట్లాడుతున్న వైఎస్.షర్మిల


కలికిరి: గాలివానకు నేలకొరిగిన బొప్పాయి చెట్లు

అకాల వర్షం.. రైతులకు నష్టం

అకాల వర్షం రైతులను నట్టేట ముంచింది. అన్నమయ్య జిల్లాలో సోమవారం రాత్రి ఈదురగాలులతో కూడిన వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన కురిసింది. గాలివాన బీభత్సానికి టమోట, బొప్పాయి పంటలు దెబ్బతిన్నాయి. మామిడి కాయలు కూడా నేలరాలాయి. అధికంగా కలికిరి, నిమ్మనపల్లెలో సుమారు పది ఎకరాల్లో ఉద్యాన వన పంటలు ధ్వంసమయ్యాయి. అధికారులు నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

8లో

'అల్లూరి' స్ఫూర్తితో
యువత ఉద్యమించాలి
2లో

ప్రజానేతకే
పట్టం కట్టండి
4,5లో

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

- అన్నమయ్య జిల్లా స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రాంమోహన్‌మిశ్రా

ప్రజాశక్తి-రాయచోటి

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించి నిష్పక్షపాత, పార దర్శక ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలని జిల్లా స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రాం మోహన్ మిశ్రా, పేర్కొ న్నారు. మంగళవారం రాయ చోటి కలెక్టరేట్‌లో మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ఆధ్వర్యంలో రామ్మోహన్ మిశ్రా అధ్యక్షతన ఎన్నికల అబ్జర్వర్లు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో చేప ట్టిన ఎన్నికల సన్నద్ధత, తీసుకున్నచర్యలు, అమలు ప్రక్రియ, భద్రత చర్యలు తదితర అంశాలను ఎస్పి కృష్ణారావుతో కలిసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్పెషల్ జనరల్ అబ్జర్వర్‌కు వివరించారు. స్పెషల్ జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ స్వేచ్ఛ, పారదర్శక విధానంలో ఫ్రెండ్లీ నేచర్‌తో జిల్లాలో ఎన్నికల నిర్వ హించి విజయవంతం చేయాలన్నారు. సీజ్ చేసిన నగదు, వస్తు వుల విడుదలలో జాప్యం లేకుండా, సామా న్యులకు ఇబ్బంది లేకుండా త్వరిత గతిన పరిష్కరించాలని సూచించారు. అభిషిక్త్‌కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వ హణ కోసం అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామన్నాని తెలి పారు. జిల్లాలో ఒక పార్లమెంటు, ఆరు అసెంబ్లీ నియో జకవర్గాల్లో 14,26,834 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల కోసం 1126 లోకేషన్స్‌లో 1609 పోలింగ్ కేంద్రాలు

2లో



ఎన్నికల ప్రక్రియ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న అభిషిక్త్ కిషోర్

నేడు అన్నమయ్య జిల్లాకు

ప్రధాని మోడీ రాక

- బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి
- మూడు హెలీప్యాడ్లు ఏర్పాటు
- భారీగా కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలు మోహరింపు
- సభకు హాజరవుతున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేష్


సభా ప్రాంగణం వద్ద తనిఖీలు చేస్తున్న భద్రత సిబ్బంది

ప్రజాశక్తి- కడప ప్రతినిధి/పీలేరు/కలికిరి



సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నమయ్య జిల్లాలో పర్యటించనున్నారు. బుధవారం జిల్లాలోని పీలేరు, కలికిరి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రోడ్‌షో, బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట పార్లమెంట్ బరిలో నిలిచిన టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డితో సహా మిగిలిన కూటమి తరుపున అసెంబ్లీ బరిలో నిలిచిన అభ్యర్థుల తరుపున ఎన్నికల ప్రచారం చేయడంలో భాగంగా రోడ్‌షో, బహిరంగసభ నిర్వహిస్తారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు కలికిరి సైనిక్ స్కూల్ సమీపంలో బిజెపి, టిడిపి, జనసేన కూటమి విజయ శంఖారావం బహిరంగ సభ నిర్వహిస్తారు. ఈ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తదితర నాయకులు పాల్గొంటారని సమాచారం. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డితో పాటు

2లో

నేడు అన్నమయ్య జిల్లాకు..

(మొదటిపేజీ తరువాయి) పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లి, పుంగనూరు, రాజంపేట, రాయచోటి, రైల్వేకోడూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థుల గెలుపును కోరుకుంటూ ఏర్పాటు చేసిన ఈ ఎన్నికల ప్రచార సభకు ప్రధానమంత్రి హాజరుకా నుండడంతో ప్రోటోకాల్ అనుసరిస్తూ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సభకు హాజరయ్యే ముఖ్య నేతల కోసం సైనిక్ సమీపంలో మూడు వేర్వేరు హెలీప్యాడ్లు సిద్ధం చేసి ఉంచారు. అలాగే హెలీప్యాడ్ల నుంచి సభా వేదిక వరకు కాన్వాయ్ వెళ్లడానికి వీలుగా కొత్తగా ప్రత్యేక తారు రోడ్డు నిర్మించారు. అలాగే అక్కడి పరిసరాలను కూడా చదును చేసి ఇనుప బారికేడ్లను ఏర్పాటు చేశారు. మంగళవారం నుంచి ఈ బహిరంగ సభా ప్రాంగణమంతా కేంద్ర భద్రతాధికారుల ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రత్యేక పోలీసు బలగాలను ఈ ప్రాంతంలో మోహరించారు. సభా ప్రంగణాన్ని, పరిసరాలను అన్నింటిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. కార్యక్రమం ఏర్పాట్లను మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, ఇతర నాయకులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. 2014లో తిరుపతిలో నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్రానికి పదేళ్లపాటు ప్రత్యేకహోదా ఇస్తా మని, వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ జిల్లాలకు జిల్లాకు రూ. 25 కోట్ల చొప్పున స్పెషల్‌డెవలప్‌మెంట్ ఫండ్స్ హామీనిచ్చిన సంగతి తెలిసిందే. అనంతరం పదేళ్లపాటు ప్రధానిగా పని చేసినప్పటికీ ఒక్క హామీని నెరవేర్చకపోవడం గమనార్హం. వీటికితోడు అన్నమయ్య జిల్లా పరిధిలోని జిఎన్ఎస్ఎస్ ప్యాకేజీ-2 పనులకు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామికవాడకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయకపో వడం, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఫీజుబులిటీ లేదని మో కాలడ్డిన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల్లో 2014లో కూట మి కట్టిన నేతలైన ప్రధాని మోడీ, టిడిపి అధ్యక్షులు చంద్రబాబు, జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ హాజరవుతుండడం చర్చనీయాంశ ంగా మారింది. **భారీ బందోబస్తు నడుమ సభా ప్రాంగణం** ప్రధానమంత్రి బహిరంగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా ఉండేందుకు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఇందుకోసం ఒక ఐజి, ఒక డిఐజి, మరో అదనపు డిఐజి, 15 మంది ఎస్‌పిలు, 20 మంది అదనపు ఎస్‌పిలు, 50 మంది డిఎస్పీలు, 100 మంది సిఐలు, 3 వేల మంది వివిధ స్థాయి పోలీసు సిబ్బంది మోహరించారు.

ఎన్నికల విధులను..

(మొదటిపేజీ తరువాయి) ఏర్పాటు చేశామని, 413 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తిం చామని చెప్పారు. మూడు నియోజకవర్గాలలో పూర్తిగా, మిగిలిన నియోజకవర్గాలలో 50 శాతం పైగా వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే సార్వత్రిక ఎన్నికల కోడ్ నేపథ్యంలో తనిఖీలలో భాగంగా స్వాధీనం చేసుకుని ఎఫ్ఐఆర్ ఫైల్ కాని నగదు వస్తువులను సులభతరంగా విడుదల చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన జిల్లా సీజర్స్ పరిష్కార కమిటీ ద్వారా తక్షణ పరిష్కారాన్ని చూపామని తెలిపారు. ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో సజావుగా, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల రోజు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిఆపరు.. ఈ సందర్భంగా జిల్లా, ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టల ఏర్పాటు, సీజర్స్ నమోదు, వాహనాల తనిఖీ, కమ్యూనికేషన్ ప్లాన్ తదితర అంశాలలో తీసకున్న చర్యలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జిల్లాలో తీసుకున్న ఎన్నికల సన్నద్ధత, భద్రతా చర్యలపై రాంమోహన్ మిశ్రా సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో రాజంపేట పార్లమెంట్ పోలీసు, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు దిల్‌నవాజ్ అహ్మద్, రవీంద్రకుమార్, నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్లు, ఓంప్రకాష్‌బంకర్, కవిత, ఎస్.మన్నికేరి, వైభవ్ శుక్ల, ఎస్.జి.మూన్, జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణరావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

మనసు కవి ఆచార్య ఆత్రేయ

కడప అర్బన్ : సినిమాల్లో మనసుకు సంబంధించిన పాటలు ఎక్కువగా రాసినందువల్ల ఆత్రేయ మనసు కవిగా ప్రసిద్ధులని, ఆయన సామాజిక స్పృహ గల ఎన్‌జిఒ, కప్పలు, ఎదురీత మొదలైన గొప్ప నాటకాలు- నాటికలు రాసిన సుకవి అని వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఆత్రేయ 104వ జయంతిని మంగళవారం కడప పెన్షనర్స్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటక రచయితగా, రంగస్థల నటుడిగా, దర్శకుడిగా, సినిమా రచయితగా బహుముఖ ప్రజ్ఞ కల్గిన ఆయన జనం గుండెల్లో పదిలమైన స్థానం సంపాదించారన్నారు.

'అల్లూరి' స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

స్వాతంత్ర్య సమర యోధుడు, మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో యువత ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం పోరాడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల శివకుమార్ తెలిపారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా కడపలో స్థానిక నిహార్ స్కిల్ డెవలప్మెంట్‌లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. తెలుగువాడి పౌరుషాన్ని, ధీరత్వాన్ని బ్రిటీషోడికి రుచి చూపించిన ధీరుడు అల్లూరి అన్నారు. గిరిజన ప్రజలతో గెరిల్లా తరహా పోరాటాన్ని బ్రిటిష్ వారిపై చేశారని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరిది చెరగని ముద్ర అన్నారు. పాలక ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను మరిచాయని పేర్కొన్నారు. ఇక్కడి యువత ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక వలసలు పోతున్నారని తెలిపారు.పారిశ్రామిక అభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి అవుతుందని చెప్పారు. కానీ ఇక్కడ ఉక్కు పరిశ్రమ శంకుస్థాపనలకే పరిమితం అయ్యిందని తెలిపారు. విభజన చట్టంలో స్పష్టంగా కడప ఉక్కు ఉన్నా ఇక్కడ ఉక్కు పరిశ్రమ నిర్మాణం లేదని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లభించాలంటే కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం ఏకైక మార్గం అన్నారు. అల్లూరి స్ఫూర్తితో యువత ఉద్యోగ,ఉపాధి కల్పన కోసం భవిష్యత్ లో డివైఎఫ్ఐ చేసే పోరాటాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఉక్కు నిర్మాణం పై పాలక పార్టీలు స్పష్టమైన వైఖరి చెప్పాలని, లేకుంటే ప్రస్తుతం ఎన్నికలలో యువత ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో నవీన, మహేష్, రాజేష్, సతీష్ పాల్గొన్నారు. **పిడిఎస్‌యు ఆధ్వర్యంలో..** నెత్తురు మండే విద్యార్థి యువతకు ఆరాధ్యుడు బ్రిటీషు పరాయి పాలకులకు ఎదురొడ్డి నిలిచిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ అన్నారు. పిడిఎస్‌యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో అల్లూరి సీతా రామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర నాయకులు మనోజ్, సాయి సందీప్, రాహుల్, అల్లాబాషా, శ్రీహరి పాల్గొన్నారు. **బద్వేలు :** స్వాతంత్ర సమరయోధుడు మన్యం విప్లవ వీరుడు బ్రిటిష్ వారిని గడగడలాడించిన మన్యం ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజును నేటి యువతీ యువకులు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు పిలుపునిచ్చారు.మంగళవారం బద్వేల్ పట్టణంలోని డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అల్లూరి స్ఫూర్తితో యువతీ యువకులు ఉద్యోగ ఉపాధి కల్పన కోసం భవిష్యత్తు పోరాటాలకు భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ రూరల్ అధ్యక్షులు ఎం.ఓబుల్ రెడ్డి డివైఎఫ్ఐ నాయకులు ఉప్పులూరి ఆంజనేయులు, పి సురేంద్ర, మహిళ నాయకులు మోక్షమ్మ, రాములమ్మ, కైరున్‌బీ, అనంతమ్మ, మస్తాన్ బి.రాణమ్మ పాల్గొన్నారు.



'అల్లూరి'చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కడప

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. మంగళవారం కడప నగరం ప్రకాష్‌నగర్‌లో ఉన్న కమ్యూనిటీ సెంటర్‌లో కమ్యూనిటీ వర్కర్లకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. ప్రభుత్వ పథకాల సద్వినియోగ విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే సలహాలు, సూచనలకై జిల్లా న్యాయ సేవధికార సంస్థ ను సంప్రదించవచ్చునని అన్నారు. ఫ్రీ లిటిగేషన్ కేసులపైనా జాతీయ లోక్ అదాలత్‌ల పైనా అవగాహన కలిగించారు. రాజీ మార్గమే రాజ మార్గం అని చెప్పారు. లీగల్ ఎయిడ్ క్లినిక్స్, ప్యానల్ న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, పార లీగల్ వాలంటరీల విధివిధానాలు తెలియజేశారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మండల న్యాయ సేవా సమితి విధివిధానాలు తెలియజేశారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. కార్యక్రమంలో ట్రాంజెండర్స్ అండ్ కమ్యూనిటీ వర్కర్స్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ భాస్కర్ గారు, ఎన్జీవో యేసు రత్నం, కమ్యూనిటీ వర్కర్స్ పాల్గొన్నారు.



బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

పీపుల్స్ మేనిఫెస్టో బుక్‌లెట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

జెవివి సీనియర్ నాయకులు డాక్టర్ రాజవెంగల్ రెడ్డి, డాక్టర్ ఓబుల్ రెడ్డి, శామ్, డాక్టర్ ప్రసాద రాజు, రాష్ట్ర కోశాధికారి రాజశేఖర్ రాహుల్ జెవివి 'పీపుల్స్ మేనిఫెస్టో' ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు కేవలం ఓట్ల కోసం ప్రచార ఆర్భాటం, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి అంటూ నినాదాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్య, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించడం, వారిని మద్యం- మాధక ద్రవ్యాలకు దూరం చేయాలని పేర్కొన్నారు. ప్రజలను అధిక ధరల నుంచి విముక్తి చేయాలి, కల్తీ కలుషితం లేని ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలని చెప్పారు. విషపూరిత కాలుష్య పరిశ్రమల నుంచి రక్షణ కల్పించాలని, పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని పేర్కొన్నారు. గ్రామీణ వ్యవసాయ, శాస్త్రీయ సాంకేతిక రంగాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో మూఢనమ్మకాలను తొలిగించి, శాస్త్రీయ దృక్పథం కల్పించాలని తెలిపారు మానిఫెస్టో, కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. నిజమైన అభివృద్ధికే ఓటు వేయాలని ప్రజలను కోరతామన్నారు. కార్యక్రమంలో అరుణ, సరస్వతి, సునీత, దేవదత్తం, సమీర్ బాష, రంగనాయకులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసుల రెడ్డి, శివరాం, సందరయ్య, మధుసూధన్ పాల్గొన్నారు.

అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎస్ఐ

కలసపాడు : మండలంలో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడూ నిర్భయంగా తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ నాగ మురళి తెలిపారు. మంగళవారం రామాపురంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ వద్ద ఓటర్ ఐడి కార్డు ఉన్న వ్యక్తి మాత్రమే ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రతి ఒక్కరూ నిర్భయంగా వచ్చి మీ ఓటును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచారాలు చేసుకోకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ బలగాలతో పాటు ఆర్మీ బలగాలు కూడా పాల్గొన్నారు.

నేడు ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్

ప్రజాశక్తి - కడప

ఎన్నిక కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఈనెల 8న పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదు చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కేటాయించిన షెడ్యూలు ప్రకారం ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం- 12 దరఖాస్తులను అనివార్య కారణాల వల్ల సమర్పించలేని వారు, అలాగే ఫారం-12 సబ్మిట్ చేసి 5, 6, 7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ నమోదు చేసుకోలేక పోయిన ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు ఓటు హక్కు కలిగిన నియోజకవర్గ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారుల వద్ద ఫారం-12 సబ్మిట్ చేసి బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

కడప అర్బన్ : నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ మంగళవారం పరిశీలించారు. అన్నమయ్య సర్కిల్, కృష్ణ సర్కిల్, గోకుల్ లాడ్జి రోడ్, దేవుని కడప రోడ్డు, ఆల్మస్‌పేటలను ఆర్అండ్‌బి శాఖ అధికారులు, ఇంజినీర్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. అన్నమయ్య జంక్షన్ వద్ద నూతన నిర్మాణాలకు సంబంధించి ప్రొజెక్షన్స్ బయటికి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జంక్షన్ నుంచి కృష్ణ సర్కిల్ వరకు ఏర్పాటు చేస్తున్నటువంటి రోడ్ సేఫ్టీ మార్కింగ్స్ ఇవ్వాలని సూచించారు. డ్రైన్ పై నీరు నిలవకుండా డ్రైన్‌లోకి వెళ్లేందుకు హోల్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

టిడిపి వెంటే బలిజలు

ప్రజాశక్తి- కడప అర్బన్

టిడిపి వెంటే బలిజలు ఉన్నారని సంఘం నాయకులు చెన్నంశెట్టి మురళి, ఎద్దుల శంకర్ అన్నారు. మంగళవారం నగరంలో ఎన్నికల ప్రచార అనంతరం మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే కేంద్రం ఇచ్చిన 5 శాతం ఇబిసి రిజర్వేషన్లను తప్పకుండా అమలవుతుందని పేర్కొన్నారు. బలిజలకు ఉద్యోగాలలో మంచి అవకాశాలు వస్తాయని చెప్పారు. బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు బండి ప్రతాప్ మాట్లాడుతూ బలిజలు ఎక్కువ మంది వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని తెలిపారు. సురేష్ బాబు, అహమ్మద్ బాష బలిజను చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపిలో ఒకరిద్దరు ఉన్నారని, వాళ్ళు కూడా త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఎస్‌సిపై దాడులు ఎక్కువవుతున్నాయని, అందువల్లే ఎస్‌సిలందరూ వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరామని తెలిపారు. సమావేశంలో కత్తి రవీంద్ర, గంప వీరయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కూటమితోనే సాధ్యం

బద్వేలు : రాష్ట్ర అభివృద్ధి ఎన్‌డిఎ కూటమితోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బద్వేల్ ఆర్‌టిసి బస్టాండ్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఈ ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావాలని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లక్ష కోట్లు పైగా అప్పులు చేసిందని, అప్పులు పెరిగాయి కానీ అభివృద్ధి శూన్యమని అన్నారు. కడప జిల్లా ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ రెడికి , బద్వేల్ నియోజకవర్గ అభ్యర్థి బొజ్జ రోశన్నకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

గర్భిణుల వివరాలు నమోదు చేయాలి

ప్రజాశక్తి-కలకడ

మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతల వివరాలను సంబంధిత రికార్డులలో నమోదు చేయాలని పిహెచ్‌సి వైద్యాధికారి ఎం.వి.కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆశాడే కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ఆర్‌సిహెచ్‌లో గర్భిణులు, బాలింతల నమోదు తక్కువగా ఉందని సచివాలయాల వారిగా వారి టార్గెట్‌ను సంపూర్తిగా చేయాలని అన్నారు. ఈనెల 16న అడల్ట్ బిసిజి వ్యాక్సిన్ ప్రారంభం అవుతుందని, దీర్ఘకాలిక వ్యాధులు బిపి, షుగర్ వ్యాధులు ఉన్న వారిని ఎక్కువ మోటివేషన్ చేసి వారికి అడల్ట్ బిసిజి వ్యాక్సిన్ వేయాలని సూచించారు. గ్రామ జనాభా ప్రకారం 1000 జనాభాకు రెండు టిబి కేసులు ఉండాలని, టార్గెట్ ప్రకారం తక్కువ ఉన్న సచి వాలయాలకు రెండు ఉన్నాయని అన్నారు. తక్కువగా ఉన్న రెండు సచివాలయాలు ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌పిహెచ్‌లు, ఆశా కార్యకర్తలు లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో యంపిహెచ్ ఇఒజి జయ రామయ్య, పిహెచ్‌ఎన్ కె.సుబ్బరత్నమ్మ, హెల్త్ సూపర్వైజర్ యం.వెంకటేశ్వరరావు, బి.రెడ్డమ్మ, ఆరోగ్య కార్యకర్తలు ఎన్.వాణి, ఎ.శ్రీలక్ష్మి. బి.లక్ష్మి, డి.వరలక్ష్మి. ఎంఎల్‌హెచ్‌పిలు ఎస్. లావణ్య, రాజ, సులోచన పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని బూర్లపల్లికి చెందిన హరితేజ,నాగవేణి దంపతుల కుమార్తె ఉజ్వల గౌడ పుట్టినరోజుని పురస్కరించుకొని మంగళవారం యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రం, మాలూరు సమీపంలోని ఎంఎన్‌వి ఫౌండేషన్ ఆశ్రమంలోని 50 మంది చిన్నారులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమార్తె పుట్టినరోజున ఆశ్రమంలోని చిన్నారులకు అన్నవితరణ గావించడం ఆనందంగా ఉందన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు బాగున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్, సెక్రటరీ శ్రీనివాసులు, సభ్యులు అనిల్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

రాయచోటి టౌన్ : పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్‌లో మంగళవారం జిల్లా అంధత్వ నివారణసంస్థ వారి ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆస్పత్రి యాజ మాన్యం ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 100 మందికి పైగా ఆర్‌టిసి ఉద్యోగులకు, సిబ్బందికి, ప్రయాణికులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతోపాటు కొంత మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌టిసి డిపో మేనేజర్ ధనుం జయ, ఆర్‌టిసి సిఐ ధనుంజయలు పాల్గొన్నారు.

టిడిపిలో బిసిలకు పెద్దపీట

రామసముద్రం : మండలంలోని చెంబకూరు గ్రామంలో మంగళవారం మదనపల్లి టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో టిడిపి మండల అధ్యక్షులు విజయ్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో కమ్మవారిపల్లి నారిగానిపల్లి, ఎలకపల్లి, చెంబకూరు, పంచాయతీల బిసి నాయకులతో జయహో సదస్సు నిర్వహించారు. మదనపల్లి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి ,ఆనంద్ నాయుడు, జనసేన నాయకులు, సనావుల్లా, చంద్ర, విశ్వ, సికందర, ఎంఆర్‌పిఎస్ గంగాధర, టీచర్ కొండప్ప, టిడిపి నాయకులు పాల్గొన్నారు

వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపండి : 'సుగవాసి'

ప్రజాశక్తి-వీరబల్లి

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేని అసమర్ధ వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలని టిడిపి రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి బాల సుబ్రహ్మణ్యం సోదరుడు సుగవాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మండల నాయకులు తాటిగుంట్ల శ్రీధర్‌రెడ్డి, యర్రపురెడ్డి రెడ్డప్పరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, ఆధ్వర్యంలో వీరబల్లి, ఈడిగపల్లి, బోంగా వాం డ్లపల్లి, బాలసానివాండ్లపల్లి, గొల్లపల్లి, బట్టుపల్లి, పోలో లపల్లి, సుగాల బిడికి, తొట్టి కాడ మాలపల్లి, గుడిండ్లవడ్లపల్లి, నాయ నీవారిపల్లి, ఆసాది వండ్లపల్లి, ఆసాది మాదిగపల్లి, కేఎం పల్లి, బట్టుపల్లి, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ ప్రజాసేవలో సుగ వాసి కుటుంబం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు, ఉమ్మడి మేనిఫెస్టోలో 25 రకాల ప్రజా సంక్షేమ పాలన అందించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాజంపేట అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలసుబ్రమణ్యంను ఆదరిస్తే రాజంపేటను అభివృద్ధి చేస్తారన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రాంగోపాల్ రాజు, తాటికుంట్ల శ్రీధర్‌రెడ్డి, తాటికుంట్ల సురేంద్రరెడ్డి, సర్పంచ్ నాగార్జునచారి, రెడ్డప్పరెడ్డి, కల్లూరి రామ్మోహన్ రెడ్డి, జనసేన మండల నాయకులు గుగ్గిళ్ళ నాగార్జున, పద్మనాభరెడ్డి, ఉమా మహేశ్వరరాజు, అమరేశ్వర్ రాజు, నాగేంద్ర గౌడ్, చాన్‌భాషా, గుదే నాగార్జున, టిడిపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లిములకు ప్రాధాన్యత

బి.కొత్తకోట :ముస్లిములకు అన్ని రంగాల్లో ఎంతో ప్రాధాన్యతనిచ్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైసిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెక్రటరీ మహమ్మద్‌మాలిక్ ఖాద్రి పేర్కొన్నారు. తంబళ్లపల్లి అసెంబ్లీ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ,రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు మద్దతుగా మంగళవారం పట్టణంలో ముస్లింల విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ముస్లిములపై కపట ప్రేమను చూపారని అన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి 26 వేల కోట్ల రూపాయలను వివిధ పథకాల రూపంలో ఖర్చు చేసి ముస్లింలపై తనకున్న ప్రేమను చాటుకున్నారని అన్నారు. ముస్లిం రిజర్వేషన్లను కొనసాగిస్తానని హామీ ఇవ్వడం హర్షణీయమని, రిజర్వేషన్లపై బిజెపి, టిడిపి, జనసేన కూటమి చేస్తున్న కుతంత్రాల పట్ల ముస్లిం సమాజం తీవ్ర ఆందోళన గురవుతున్నారని అన్నారు. రిజర్వేషన్ల వల్లే ముస్లింలు విద్యా, ఉపాధి, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించారని పేర్కొన్నారు. ఎన్‌డిఎ కూటమిలో చేరి ముస్లిం సమాజానికి ద్రోహం చేస్తున్న చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో సాదిక్, మొహమ్మద్ జాఫర్‌సాబ్ పాల్గొన్నారు.

పతి గెలుపు కోసం సతి ప్రచారం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి విజయం కోసం ఆయన సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.మండలంలోని, గుమ్మసముద్రం పంచాయతీ పరిధిలోని బుచ్చిరెడ్డిగారిపల్లి, వేములేటికోటలో మండల ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి వైసిపిని ఆదరిం చాలని కోరారు. గత పాలకులు చేసిన అభివృద్ధికి,ఈ ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని బేరిజు వేసి చూడాలన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలంటే వైసిపికే పట్టం కోరారు. కార్యక్రమంలో వేములేటికోట సర్పంచ్ రవికుమార్‌రెడ్డి, బుచ్చిరెడ్డిగారిపల్లి సర్పంచ్ కృష్ణమూర్తి, అంగళ్లు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అయుబ్ భాష, పిప ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పిటిఎం మాజీ సర్పంచ్ లియాకత్ అలీ ఖాన్, వైసిపి నాయకులు అభిలాష్ రెడ్డి, సాయి పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యం

రామాపురం : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని హసనపురం పంచాయతీ వడ్డిపల్లె, చీకటివాండ్లపల్లె, కుమ్మరపల్లె, ఉటుకూరువాండ్లపల్లె, చింతలవాండ్లపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రామ్ ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మండలంలోని హసనాపురం పంచాయతీలో ఇంటింటి ప్రచారంలో భాగంగా చింతలవాండ్లపల్లిలో చింతల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నుంచి పది కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష రెడ్డి, మాజీ జడ్‌పిటిసి నాగసుబ్బారెడ్డి, సహదేవరెడ్డి పాల్గొన్నారు

అభివృద్ధి చేసేవారికే పట్టం కట్టండి

కలకడ : నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన వారికే పట్టం కట్టాలని మాజీ ఎంపిపి వంగిమల్ల మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన కలకడ, పాపిరెడ్డిగారిపల్లి, నడిమిచర్ల పలు గ్రామాలలో ఆయన పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. పీలేరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

రామాపురం : సంబేపల్లి మండలం మెటకట్ల గ్రామంలో బహిరంగ ర్యాలీ నిర్వహిస్తున్న రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని రామాపురం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు తిమ్మారెడ్డి ఆయన సోదరుడు బండారు కృష్ణయ్య కలిశారు. వారి సమక్షంలో 20 కుటుంబాలు టిడివి లో చేరారు. రాంప్రసాద్‌రెడ్డి వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తిమ్మరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ .ప్రజలకు ఈ పథకాలు మేలు జరుగుతాయి అన్నారు. రాంప్రసాద్‌రెడ్డి గెలుపునకు సంయుక్తంగా కలిసి పనిచేస్తామని తెలిపారు. టిడిపి విజయమే లక్ష్యంగా పనిచేశామని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలిచెట్టి చంద్రమౌళి, బండారు తిమ్మారెడ్డి, కృష్ణయ్య. చిట్టిరెడ్డి. రేఖం ఆంజనేయులు, రాజా, శివ, సానే కృష్ణయ్య , టి డి వి నాయకులు ల్గొన్నారు.

భూ హక్కు చట్టం రద్దుకు వినతి

ప్రజాశక్తి-పెద్దమండ్యం

ఎపి ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం-2022లో రద్దు చేయాలని మంగళవారం టిడిపి నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది వచ్చి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాల నుంచి వారసత్వంగా సంక్రమించిన స్వార్జిత భూములు, భవనాలు, ఇతర ఆస్తులు పై ప్రస్తుతం యాజమాన్యగా అన్యాక్రాంతం కానున్నాయన్న సమాచారం అన్ని వర్గాలకు తీవ్ర కలవర పెడుతున్నాయని అన్నారు. ఎపి భూ యాజ మాన్య హక్కు చట్టం రద్దు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శంకర్‌రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, బుసిరెడ్డి నాగేశ్వరరెడ్డి, గంగాధర్, మహేష్, రఘునాథ్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి: ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయాలని జగన్ మోహన్‌రెడ్డి తెచ్చిన ఈ చట్టం ఎంతో ప్రమాదకర మైందని ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని మండల టిడిపి నాయకులు ఆరిఫ్ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. చట్టం ఎంత ప్రమాదకరమో ప్రజల ఆస్తులకు ఏమాత్రం రక్షణ లేకుండా పోతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జైచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, అమీర్ చంద్ర పాల్గొన్నారు.

ఓటు వేయని వారికి ప్రశ్నించే హక్కు లేదు

- టిడిపి కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి



ప్రచారంలో మాట్లాడుతున్న మాధవి

ప్రజాశక్తి-కడప అర్బన్

ఎన్నికలకు కేవలం ఐదు రోజులు మాత్రమే ఉందని, సెలవు కదా అని ఓటు వేయకుండా ఇంటివద్దె ఉన్నవారికి ప్రశ్నించే హక్కు ఉండదని టిడిపి కడప నియోజకవర్గ అభ్యర్థి మాధవి అన్నారు. మంగళవారం 49వ డివిజన్ దుర్గా కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప ఎమ్మెల్యే ఎవరు అంటే ఒకరో ఇద్దరో అంజద్ బాషా పేరు చెప్తారని, ఆయన ప్రజలకు ఏమి చేయలేదు కాబట్టే ఇలాంటి దుస్థితి నెలకొనిందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం కడపలో చేసింది ఏమీ లేదని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకువస్తుందని హామీ ఇచ్చారు. కడపలో కియా పరిశ్రమ ఏర్పాటు చేయాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశానన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. యువత ఉద్యోగాల కోసం చెన్నై, బెంగళూరు హైదరాబాద్ ముంబై వెళ్లిన దుస్థితి ఏర్పడుతుందని చెప్పారు. సమస్యను పరిష్కరించాలని కోరితే వైసిపి కేసులు పెట్టడం ప్రారంభించిందని విమర్శించారు. భూ కబ్జాలు పాల్పడుతున్నారు అని తెలిపారు. ఐదేళ్లలో ఇష్టంగా కంటికి రెప్పలా చూసుకునే పరిస్థితి వైసిపి తీసుకు వచ్చిందని పేర్కొన్నారు. వాలంటీర్లు ఫ్యాన్‌కు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారని, ఎందుకు వేయాలని ప్రశ్నిస్తే మీ ఇంటికి రూ.1,50,000 ఇచ్చామని సమాధానం చెప్పినట్లు తెలిసింది అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే రూ.3,50000 వస్తుందని మరి ఎవరికి ప్రజలు ఓటు వేస్తారో ఆలోచించుకోవాలన్నారు. అమ్మఒడి అందరికీ ఇస్తామని చెప్పి కేవలం ఒక్క పిల్లవాడికి ఇచ్చి చేతులు దులుపుకున్నారని గుర్తు చేశారు. ప్రజలు ఆలోచించి టిడిపికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు శివ కొండారెడ్డి, నాయకులు జిలాని బాష, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైసిపి లక్ష్యం

- కడప ఎంపీ అభ్యర్థి వై.ఎస్.అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి - గోపవరం : ప్రజా సంక్షేమమే వైసిపి లక్ష్యమని కడప ఎంపీ అభ్యర్థి వై.ఎస్. అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని శ్రీనివాసపురం, పెద్ద గోపవరం, సంగా సముద్రం, బేతాయపల్లి, రాసాయిపేట, సండ్రపల్లి, బ్రాహ్మణపల్లి, రామాపురం, సూరేపల్లి గ్రామాల్లో బద్వేల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధాతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తూ, అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను పొందాం, మరెన్నో అభివృద్ధి పనులకు వైసిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. మళ్లీ ఇటువంటి సంక్షేమ పాలన కావాలన్నా అవ్వాతాతలకు కాలు కదపకుండా ఇంటి వద్దే పింఛన్ అందాలన్నా..అది మీ చేతుల్లోనే ఉందని చెప్పారు. ఈనెల 13న నిర్వహించబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి జగన్ నాయకత్వాన్ని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల వారికి సామాజిక భద్రత, భరోసా సంక్షేమానికి, స్వావలంబనకు పెద్దపీట, సమసమాజ స్థాపన చేస్తూ, అన్ని వర్గాల ప్రజల సుఖసంతోషాలే ధ్యేయంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ పాలన పరిపాలించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్లికార్జునరెడ్డి, గాజులపల్లె హరికృష్ణారెడ్డి, సిద్ధు, వెంకట సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సుందరామిరెడ్డి, యద్దారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేసిన వారిని ఆశీర్వదించండి

ప్రజాశక్తి - కడప : ప్రజలకు మేలు చేసే వైసిపి ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించి తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఎన్నికల ప్రచారంలో కడప వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంజద్‌బాషా ప్రజలను, వ్యాపారస్తులకు అభ్యర్థించారు. కడప వైఎస్సార్‌సిపి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్ రెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వ్యాపారులనుఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం కడప నగరంలోని పాత కూరగాయల మార్కెట్, మండి బజార్‌లో ప్రచారం జోరుగా నిర్వహించారు. ప్రచారంలో నగర అధ్యక్షులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు సుభాన్‌బాషా, గౌస్ పీర్ పాల్గొన్నారు.

విజయజ్యోతి నాయకత్వం అవసరం

ప్రజాశక్తి -గోపవరం : బద్వేల్ నియోజకవర్గంలో ఎన్‌డి విజయజ్యోతి నాయకత్వం అవసరమని, నిత్యం కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేసేస్తున్నారని, ఆమెను, కడప ఎంపీ అభ్యర్థి షర్మిలను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని బద్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబవరం సుధాకర్‌రెడ్డి, గోపవరం మండల అధ్యక్షులు సాంబయ్య, అట్లూరు, బి. కోడూరు మండలాకు చెందిన అధ్యక్షులు పేర్కొన్నారు. మంగళవారం వారు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అభ్యర్థి ఎన్‌డి విజయజ్యోతి ప్రచారంలో నూతన ఉత్సాహంతో దూసుకువెళ్తున్నారని పేర్కొన్నారు. ఆమెను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే నియోజ కవర్గం లోని పేదలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరి స్తారని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్. గంగయ్య, గోవిందాయపల్లె గురప్ప, ఎస్‌సి సెల్ అధ్యక్షులు డేవిడ్, వెంకట సుబ్బయ్య, బాల నరసింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సార్వత్రిక సమరం



ప్రజానేతకే పట్టం కట్టండి..!



ఎన్నుకునే ముందు ఒక్కసారి ఆలోచించండి

ప్రజాశక్తి - కడప డెస్క్

స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వాలు ఏర్పడిన తొలి దశకాల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిగా పరిపాలన సాగేది. తరువాత కాలంలో రాజకీయాల్లో బంధుప్రీతి, కుటుంబ పాలన, ఆశ్రిత పక్షపాతం లాంటివి నాయకుల తలకెక్కడంతో ప్రజాస్వామ్యాన్ని నిలువు దోపిడి చేసేందుకు తయారయ్యారు. ఈ నేపథ్యంలో దేశ గమనానికి దిక్సూచిగా నిలిచిన మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అర్థాన్ని క్రమంగా పాలకులు మార్చేశారు. ప్రపంచీకరణ మంత్రాలను వల్లెవేస్తూ నిరుద్యోగం జొప్పించి పోషిస్తూ చదువుకున్న వారికి ఉద్యోగాలు లేకుండా బిచ్చగాళ్ళుగా మార్చేసిన ప్రభుత్వాలు తమ నిజ స్వరూపాన్ని నేడు ప్రదర్శిస్తున్నాయి, నవరత్నాలు లాంటి భారత ప్రభుత్వ రంగ కంపెనీలను ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి పంపే దుస్సాహసానికి ప్రభుత్వాలు ఒడిగడుతున్నాయి. ప్రస్తుత భారత పాలకుల కంటే బ్రిటిష్ పాలనే నయం అనిపించేంతగా ప్రస్తుత వ్యవస్థలు తమ రూపాన్ని మార్చుకున్నాయి. ఈ నేపథ్యంలోనే 2024 పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు వచ్చేశాయి. రాష్ట్రంలో మే 13న పైరెండు ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఫలితాలను ప్రకటిస్తారు. జూన్ 2024 నాటికి కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరనుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత రాజకీయాలపై యువత తమకు ఎలాంటి నాయకుడు కావాలనుకుంటున్నారో చెప్పుకొచ్చారు. నిరంతరం ప్రజల మనిషిలా ఉండాలి నేర చరిత్ర ఉండకూడదు తన బాగోగులు కాదు ప్రజల బాగోగులు ఆకాంక్షించాల నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చి దేశ రాష్ట్ర అభివద్ధిలో భాగస్వాములను చేయాలి. అన్నదాతను ఆదుకోవాలి మహిళాభ్యుదయానికి కట్టుబడాలి. ఇవి ఓ ప్రజాప్రతినిధికి ఉండాల్సిన లక్షణాలు అని యువత చెబుతున్నారు.





ఓటర్లు తెలివైనవారు



ఎన్నికలు అనగానే డబ్బు మద్యం పంపిణీ చూస్తూనే ఉన్నాం. పేదల బలహీనతలను బట్టి ఓట్ల బ్యాంకులను అభ్యర్థుల పార్టీల వైపుకి మలుచుకోవడానికి కొన్నిచోట్ల చీరలు, మేకలు, గొర్రెలు లాంటివి పంచి ప్రలోబ పెట్టి ఓట్లను కొల్లగొట్టడం చూశాం. టెక్నాలజీని సద్వినియోగం చేయడానికి బదులు వెర్రిమొర్రి ఆలోచనలతో రాజకీయ పార్టీల వారు ఓట్లు గల్లంతు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం దారుణమైన నీతి బాహ్యమైన చర్య ఏ పార్టీవారు ఓటు వేసే ఓటర్లు తెలివైన వారు. ఒకటికి పదిసార్లు తమ ఓట్లు ఉన్నాయో లేవని చెక్ చేసుకుంటూనే ఉన్నారు ఓటర్లతో ఆటలాడవద్దు సుమ.

- ఆమూరు రాజశేఖర్, ప్రయివేటు ఉద్యోగి, కడప.

ఉద్యోగాలు భర్తీ చేసేవారికే నా ఓటు



గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వ ఉద్యోగాలు ఒక్కటి కూడా భర్తీ కాలేదు. రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీలున్నాయి. గద్దెనెక్కే వరకు నాయకులు అది చేస్తాం, ఇది చేస్తాం అని అధికారం వచ్చాక నిరుద్యోగులను బలి పశువులా మారు స్తున్నారు. ఉద్యోగాలు భర్తీ చేయలేక పోతున్నారు. వారికి వివాహాలు చేసుకోవడానికి ఆడపిల్లల్ని ఇచ్చే పరిస్థితి కూడా లేదు. నిరుద్యోగులు ఓట్లు వేసేటప్పుడు భవిష్యత్‌ను గుర్తుంచుకొని ఓట్లు వేయండి.

- కాటిబోయిన సురేష్‌కుమార్, ప్రయివేటు ఉద్యోగి, కడప.

ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి



ప్రజలకు కూడు, గుడ్డ, నీడ ఇవ్వటానికి ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఏర్పడేది వాటిని విస్మరించి ప్రజల్ని యాచ కులుగా చూసే నీచ సంస్కృతికి ప్రభుత్వాలు తెరతీశాయి. ప్రజాస్వామ్యానికి అర్థం మారింది. డబ్బుతో ఏదైనా చేసే పని పాలకుల ఆలోచన మారి వారు దోపిడీదారులుగా తయారయ్యారు. ప్రకృతిలో ఉన్న వనరులను ఇష్టమొచ్చిన రీతిలో దోచేస్తున్నారు. ఇసుక మట్టి గనులు పేదలకిచ్చే నిత్యావసరాలు లూటీ చేస్తున్నారు. ప్రజల్ని ప్రలోబ పెట్టేవారికి ఈ ఎన్నికల్లో ఓటర్లు బుద్ధి చెప్పాలి.

- పి.నరసింహారెడ్డి, నిరుద్యోగి, చియ్యపాడు, చాపాడు.

రెచ్చగొట్టే నాయకుల పట్ల అప్రమత్తత అవసరం



రెచ్చగొట్టే నాయకుల పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలి. కులం పరంగా ఓట్లను తమ పార్టీ ఖాతాలో జమ చేయడానికి ముమ్మర యత్నాలు చేస్తున్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టి కుట్రలు చేసి ఉద్రిక్తతలు పెంచి పోషించి ఓట్లు లాగేస్ చేసుకోవాలని మన ముందుకు వస్తున్నారు. ఓటర్లు అప్రమత్తతో వ్యవహరించి గడిచిన ఐదేళ్ల అనుభవాలు గమనించాలి.

- జబీవుల్లా, బిఇడి, నిరుద్యోగి, వేంపల్లె

అండగా ఉండే నాయకులను ఎన్నుకోవాలి




ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ స్వచ్ఛమైన రాజకీయాలు చేసే వారిని, అవినీతి మరకలు లేని వారిని, నేరచరిత లేని వారిని, ఎన్నుకోవాలి. బంధుప్రీతి ఆశ్రితపక్షపాతం ప్రదర్శిస్తూ తన చుట్టూ చేరిన కొందరు వ్యక్తులతోనే వ్యవస్థ నడుస్తుందని ఊహించే నాయకులకు ఓట్లు వేయకుండా జాగ్రత్త పడాలి.

- పోలుబోయిన శ్రీరామ్, నిరుద్యోగి, ఖాజీపేట.

మైదుకూరులో స్వతంత్రులూ రాణించారు



ప్రజాశక్తి-చాపాడు



మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఏ ప్రధాన పార్టీ గుర్తు లేకుండా స్వతంత్ర అభ్యర్థులుగా నిలిచి విజయం సాధించిన సందర్భాలున్నాయి. మైదుకూరు అసెంబ్లీ ప్రారంభం కూడా స్వతంత్ర అభ్యర్థి గెలుపుతోనే ప్రారంభమైంది. 1955లో బి.రామారెడ్డి, వి.చిదానందం స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలువగా రామారెడ్డి విజయం సాధించారు. ఆ తరువాత 1962లో జరిగిన ఎన్నికల్లోనూ పి.నారాయణరెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా నిలిచి సిపిఐ అభ్యర్థి పిఎల్ రెడ్డిపై విజయ కేతనం ఎగురవేశారు. మైదుకూరు అసెంబ్లీలో తన కంటూ ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్న డిఎల్ రవీంద్రారెడ్డి రాజకీయ ఆరంగ్రేటం స్వతంత్ర అభ్యర్థిగానే 1978లో ఇండిపెండెంట్‌గా అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి జనతా పార్టీ అభ్యర్థి ఎస్.చిన్న నాగిరెడ్డిపై విజయం సాధించారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరి మంత్రిగా రాణించారు. తరువాత చాలా మంది స్వతంత్రులుగా పోటీలో నిలిచినప్పటికి రాణించలేకపోయారు. కాంగ్రెస్, టిడిపి, వైసిపి తరుపున పోటీలో ఉన్నవారే విజయం సాధిస్తున్నారు. 72 సంవత్సరాల్లో మైదుకూరులో ముగ్గురు స్వతంత్రులుగా విజయకేతనం ఎగురవేశారు.

టిడిపిలో 150 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని పెనగలూరు మండలం నల్లపురెడ్డిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి నాయకులు కొప్పోలు విజయభాస్కర్ రెడ్డి, కట్టా ఆనందనాయుడు, కొల్లపనేని హరి ఆధ్వర్యంలో నల్లపురెడ్డిపల్లి గ్రామపంచాయతీలో వైసీపీకి చెందిన సుమారు 150 కుటుంబాల వారు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బత్యాలచెంగల్రాయుడు చేతుల మీదుగా పార్టీ కండువాలు వేయించుకుని వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో స్వచ్ఛంధంగా చేరారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి, బత్యాల మాట్లాడుతూ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేస్తూ జనసేనపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన టిడిపి నాయకులకు గ్రామస్తులు బాణసంచా పేలుస్తూ శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. కోడూరు మండలం రాఘవ రాజపురం అరుంధతివాడలో రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, కుమారుడు ముక్క సాయివికాస్‌రెడ్డి దంపతులు ,ఓబులవారిపల్లె మండలం చిన్నంపల్లి పంచాయతీ లో రూపానందరెడ్డి కోడలు శిరీష, కుటుంబ సభ్యులు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ఎండను సైతం లెక్కచేయకుండా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర సాంస్కృతి విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్, పోతుగుంట రమేష్ నాయుడు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి తాతంశెట్టి నాగేంద్ర, ఎన్‌డిఎ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టిడిపి, జనసేన నాయకులను సన్మానిస్తున్న గ్రామస్తులు

రాజ్యాంగ పరిరక్షణ ఇండియా వేదికతోనే సాధ్యం

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజ్యాంగ పరిరక్షణ ఇండియా వేదికతోనే సాధ్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని, రాజంపేట శాసనసభ స్థానానికి ఇండియా కూటమి బలపరిచి నటువంటి సిపిఐ అభ్యర్థి బుక్కే విశ్వనాథ నాయక్‌ను, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బషీద్‌లను గెలిపించాలని మంగళవారం బోయినపల్లి, చెర్లోపల్లె, మునక్కాయపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సుస్థిరంగా ఈ దేశంలో నిలవాలంటే రాష్ట్రంలో ఉన్నటువంటి టిడిపి, జనసేన, బిజెపి కూటములకు ఓటు వేయొద్దని అన్నారు. గత పది సంవత్సరాలుగా భారత రాజ్యాంగాన్ని రూపుమాపి మనువాద సిద్ధాంత దిశలో తీసుకు వెళుతున్న బిజెపి ప్రభుత్వానికి తమ మద్దతు ఇచ్చి ఈసారి రాజ్యాంగాన్ని లేకుండా చేస్తారని అన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు రగిలించి మారణ హోమాలు సృష్టిస్తున్నారని, గత పది సంవత్సరాల క్రితం ఈ దేశ ప్రజలందరూ కలిసి మెలిసి ఉండేవారని, కానీ నేడు వారి స్వార్థ రాజకీయ ఓటు బ్యాంకు కోసం విభజన రేఖను ఏర్పాటు చేశారన్నారు. దేశ సార్వభౌమత్వం భిన్నత్వంలో ఏకత్వంగా ఉండాలంటే ప్రజాస్వామ్య లౌకిక శక్తులు కూడినటువంటి ఇండియా వేదిక సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.శివరామకృష్ణదేవరా, జ్యోతి చిన్నయ్య, జిల్లా సమితి సభ్యురాలు నాగమ్మ పాల్గొన్నారు.

హోరెత్తిన పార్టీల ప్రచారాలు

ప్రజాశక్తి - చాపాడు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైసిపి అధికారంలోకి రావాలని మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాజుపాలెం గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిదేళ్ల వైసిపి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి టి.లక్షుమయ్య, సాకెత్ రెడ్డి, నాయకులు శాంతరాజు, జయరామిరెడ్డి, జయసుబ్బారెడ్డి, ఎంపిటిసి శివ, కిషోర్‌కుమార్‌రెడ్డి, గంగులయ్య, వెంకటసుబ్బారెడ్డి, బోలరో బాషా, మహేశ్వర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **వేంపల్లె :** సంక్షేమ పథకాలు సకాలంలో అందాలంటే జగనన్న ప్రభుత్వాన్ని రెండవసారి ఆదరించాలని వైసిపి నేత సతీష్‌కుమార్‌రెడ్డి కోరారు. మంగళవారం సాయంత్రం వేంపల్లెలో కాపు వీధిలో వైసిపి నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సతీష్‌రెడ్డి తనయుడు తుషార్ నాగిరెడ్డి, మునీర్, రామచంద్రారెడ్డి, శ్రీనువాసులు, రెడ్డయ్య, ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు. **మైదుకూరు:** వైసిపి మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డి గెలుపు కోసం ఆయన కోడళ్లు కవితా రెడ్డి, విష్ణుప్రియారెడ్డి మైదుకూరు పట్టణ పరిధిలోని నంద్యాల రోడ్డులో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఎస్.రఘురామిరెడ్డిని గెలిపించాలని మహిళలను కోరారు. దేశంలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు మరెక్కడా అమలు చేయలేదని తెలిపారు. సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కేవలం వైసిపితోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, మూలే భరత్‌రెడ్డి, భూమిరెడ్డి సుబ్బరాయుడు, మహిళా మండల అధ్యక్షురాలు కిరణ్మయి పాల్గొన్నారు. **ఖాజీపేట :** ఎన్నికల్లో వైసిపి మళ్లీ అధికారం చేపట్టడం తథ్యమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జి.నాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బి.కొత్తపల్లి పంచాయతీ శ్రీనివాసపురంలోని 176 బూత్‌లో ఆ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు రెడ్యం శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. **చాపాడు :** టిడిపి అధికారంలోకి రాగానే ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమలుచేస్తామని ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పల్లవోలు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి గురివిరెడ్డి, మాజీ జెడ్పిటిసి మేకల బాబు, జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్‌రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, రామ్మోహన్, సుబ్బిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **చక్రాయపేట :** పులివెందుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి బీటెక్ రవి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గొల్లపల్లె, గడ్డంవారిపల్లె, చిన్నమోరయ్యగారి పల్లెలో తాళ్లపల్లె మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆయనకు ఘన స్వాగతం లభించింది. అనంతరం రోడ్డు షో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పట్టం అశోక్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు ఎద్దుల చంద్ర, రామాంజనేయరెడ్డి, మాజీ ఉప మండలాధ్యక్షుడు నరసింహులు, సురభి ఉప సర్పంచ్ దాసరి ఆంజనేయులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు యోగేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, శ్రావణ్‌కుమార్ రెడ్డి, పరమేశ్వర, రమేష్ పాల్గొన్నారు. **ముద్దనూరు :** ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమనని కూటమి టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కమ్మవారిపల్లె, కొర్రపాడు, బొందలకుంట, ఆరవేటిపల్లె, వేల్పుచెర్ల గ్రామాల్లో మంగళవారం వారు రోడ్డుషో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి : 'గుండ్లకుంట'

ప్రజాశక్తి - మైదుకూరు

సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేసి ఆదరించాలని మైదుకూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీరాములు కోరారు. మంగళవారం మైదుకూరు మండల పరిధిలోని ముడమాల పంచాయతీ, ఎస్సీ కాలనీ, కేశాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి జి.శ్రీరాములు

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - వల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కొత్త ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేయాలని తెలుగుదేశం మండల అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేయాలని డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కోర్టులతో ప్రమేయం లేకుండా రెవెన్యూ అధికారులకు భూ హక్కులపై నిర్ణయ అధికారం కట్టబెట్టడం ద్వారా భూ యజమానులు ముఖ్యంగా చిన్న సన్నకారు రైతులు, సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దీని ద్వారా అవినీతి మరింత పెరిగే అవకాశం ఉందని టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. కొప్పోలి మాజీ సర్పంచ్ కె.శ్రీనివాసులు రెడ్డి, టి. రాఘవరెడ్డి, చిట్టిబాబు, సురేష్ ,సర్దార్ హుస్సేన్ పాల్గొన్నారు.

రాజోలి ఆనకట్ట, 'ఉక్కు' నిర్మాణం వేగవంతం చేస్తాం : 'వరద'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధికి రాజోలి ఆనకట్ట, స్టీల్‌ప్లాంట్ నిర్మాణాల పనులు వేగవంతం చేస్తామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రొద్దుటూరు అసెంబ్లీ ఎన్‌డిఎ కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ప్రొద్దుటూరు ప్రజా మేనిఫెస్టోను మంగళవారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో విడుదల చేశారు. ఎన్నికల అనంతరం తాను గెలుపొందిన నేపథ్యంలో ప్రొద్దుటూరులో చేయనున్న కార్యక్రమాలను మేనిఫెస్టో రూపంలో విడుదల చేశారు. చంద్రబాబు హామీ ఇచ్చినట్లు ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజీ ఏర్పాటు, అస్తవ్యస్తంగా ఉన్న డ్రయినేజీ వ్యవస్థను, ఇరిగేష్ కెనాల్స్ ఆధునీకరణ, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం చేపడతామన్నారు. టిడిపి మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ప్రొద్దుటూరు యువతకు ప్రాధాన్యతనిస్తామన్నారు. కూరగాయల మార్కెట్ నిర్మాణంలో వైసిపి నాయకులు చేసిన అవకతవకలను ఎత్తి చూపిస్తూ గతంలో శివాలయం ఎదురుగా ఉన్న కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులకు తొలి ప్రాధాన్యతనిస్తూ వారి అంగళ్లు వారికి కేటా యిస్తా మన్నారు. మైదుకూరు రోడ్డులోని జిన్నా రోడ్డు ద్వారా బైపాస్‌ను కలిపే ప్రయత్నం, డీఎస్పీ ఆఫీస్ వద్ద నుండి ఎర్రగుంట్ల రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులు, గాంధీ రోడ్డు వినాయక నగర్ నుండి ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ వరకు రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. రాయలసీమ వ్యాప్తంగా ప్రధాన వ్యాపార కేంద్రంగా ఉన్న ప్రొద్దు టూరులో వ్యాపారులు ఇబ్బంది పడకుండా స్వేచ్ఛాయుత వాతావరణం నెలకొల్పుతామన్నారు. రైతులకు సబ్సిడీ కింద ట్రాక్టరు, పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్, విత్తనాలు, పురుగు మందులు ఇప్పిస్తామని తెలిపారు. ఉపాధి హామీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేస్తామన్నారు. మహిళా సాధికారత దిశగా అడుగులు వేసి డ్వాక్రా సంఘాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఏ ఇబ్బంది వచ్చినా ప్రజలు తన వద్దకు ఏ సమయానైనా రావచ్చన్నారు. సమావేశంలో ఇవి సుధాకర్‌రెడ్డి, రాజుపాలెం మాజీ జెడ్పి టిసి తోట మహేశ్వర్‌రెడ్డి, యువ నాయకులు అమల్‌రెడ్డి, టిడిపి నాయకులు జంపాపురం రామాంజనేయులు పాల్గొన్నారు.



ప్రజా మేనిఫెస్టోను విడుదల చేస్తున్న వరదరాజులరెడ్డి

9 గ్యారంటీలతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం

- పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 9 గ్యారెంటీలతో రాష్ట్ర ప్రగతి సాధ్యం అవుతుందని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన 9 గ్యారంటీలతో కాంగ్రెస్‌కు విజయ సంకేతాలు ఉన్నట్లు చెప్పారు. 5 గ్యారెంటీలతో కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. 6 గ్యారెంటీలతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. అలాగే 9 గ్యారెంటీలతో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ రైతుల పాలిట వరమన్నారు. ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళ బ్యాంకు ఖాతాలో ఏడాదికి రూ.లక్ష వేసే మహాలక్ష్మి పథకం మహిళల పాలిట వరప్రసాదినిగా అభివర్ణించారు. రూ.5 లక్షలతో పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తారన్నారు. వృద్ధులు, విభిన్నప్రతిభావంతులకు నెలకు రూ.4వేలు, రూ.6 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 2.25 లక్షల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ నిరుద్యోగ యువతకు వరప్రసాదిని అన్నారు. 10 ఏళ్ల ప్రత్యేకహోదా రాష్ట్రానికి సంజీవని అన్నారు. కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య విద్యార్థుల పాలిట వరమన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలతో పోలిస్తే వైసిపి నవరత్నాలు, టిడిపి సూపర్ సిక్స్ ఎందుకు పనికిరావని తెలిపారు. బిజెపి రాష్ట్రానికి నెంబర్ వన్ ద్రోహి అన్నారు. బిజెపి, వైసిపి, టిడిపి, జనసేనలను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించడం చారిత్రక ఆవశ్యకత ఎంతైనా ఉందని తులసిరెడ్డి తెలిపారు.

టిడిపిలో 15 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - వేంపల్లె


మండలంలోని ఇడుపులపాయ గ్రామానికి చెందిన 15 కుటుంబాలు టిడిపిలో చేరాయి. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఇడుపుల పాయకు చెందిన పోతిరెడ్డి శివ ఆధ్వర్యంలో మారుతినగర్‌కు చెందిన పెద్దింటి వెంకటరత్నం, పెద్దకులయప్ప, పోతిరెడ్డి చంద్రశేఖర్, వేముల చినరాయుడు, వీరన్నగట్టుపల్లెకు చెందిన ఎద్దుల సాయి, వేమనారాయణ, షేక్ వలి, మామిళ్ల గంగులయ్యతోపాటు మరి కొందరు చేరారు. వీరికి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మారెడ్డి బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్, వెంకటస్వామి, ఎస్‌సి సెల్ కార్యదర్శి ఈశ్వరయ్య, మడక శ్రీను పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి

మైదుకూరులో మరో 20 కుటుంబాలు ..

మైదుకూరు : మండల పరిధిలోని టి.కొత్తపల్లెకు చెందిన వైసిపి నాయకులు యాపారాల సుబ్బరాయుడు, ఎర్రన్న, గుండన్న వారి అనుచరవర్గం 20 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ వారికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు.



పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్

19వ వార్డులో టిడిపి ప్రచారం

ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మైదుకూరు మున్సిపాలిటీ 19వ వార్డులోని యాపరాలపల్లి, వెంకటాపురం, గొల్లపల్లి, లింగాలదిన్నె వార్డు పరిధిలో పుట్ట ప్రజ్వల్ యాదవ్ ప్రచారం చేశారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుధాకర్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని వివరించారు. మహిళలకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తారన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్, ఎంపీగా భూపేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

FORMAT C-1
(for candidate to publish in Newspaper, TV)

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (Public Interest Foundation & Drs. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : Alle Prabhavathi W/o Alle Bala Nagi Reddy Door No. 3/82, Dhannawada Village, Mylavaram Mandal, Vaddirala PO, YSR District, Andhra Pradesh
Name of political party : **INDIPENDENT**
Name of Election : Legislative Assembly Elections (MLA)
*Name of Constituency : JAMMALAMADUGU (131)

I, Alle Prabhavathi, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

A) Pending Criminal cases

Sl.No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	PS Mylavaram, YSR District (SC/ST Court – Cum IV Additional District Judge, Kadapa.)	FIR No. 88/2022 ; Pending	Trail	Sections 342, 506, 354(B), 324 r/w 34 I.P.C. and Sections 3(1), (e), (r), (s) of SC, ST (POA) Act, 2015 Complainants allege that they belong to SC/ST community, and they were restrained/ confined and beaten with wooden sticks suspecting that they had stolen plastic items from one Mafira's factory premises while being abused in the name of their caste in vulgar language.

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court and date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
1	NA	NA	NA

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

తెలుగు యువత నగర కార్యనిర్వాహక కార్యదర్శిగా శివప్రసాద్

కడప అర్బన్ : తెలుగు యువత నగర కార్యనిర్వాహక కార్యదర్శిగా పసుమర్తి శివ ప్రసాద్ ఎన్నిక య్యారు. మంగళవారం టిడిపి కడప నియోజ కవర్గ అభ్యర్థి మాధవి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ యువత చైతన్యంతో సమస్యలపై ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈనెల 13న ఎన్నికల్లో యువత పాత్ర చాలా కీలక మన్నారు. ఓటు హక్కుపై యువతను చైతన్య పరిచి టిడిపి గెలుపు కోసం కృషి చేయాల న్నారు. ఎన్నికకు సహకరించిన వెను తుర్ల రవి శంకర్‌రెడ్డికి శివప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రవీణ్, శ్రీను, జానీ, తేజ, రఫీ, బాలాజీ, సలీం, రవి, ప్రసాద్, యువత టిడిపిలో చేరారు.

వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంఇఒ-2 శోభారాణి

పజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వేసవి శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్-2 శోభారాణి కోరారు. మంగళవారం పుట్టపర్తి నారాయణాచార్యుల ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో విజ్ఞాన శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత చదువుల బాబు, ఉత్తమ ఉపాధ్యాయులు గజ్జల వెంకటేశ్వర్‌రెడ్డి, రాయలసీమ కాలేజీ గ్రంథాలయ అధికారి గంగాధర్, ఇంగ్లిష్ మాస్టర్ శ్రీకాంత్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు చాడ మునిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలామంది విద్యార్థులు బయట క్రికెట్ ఆడుతూ.. ఇంట్లో ఫోన్, టివి చూస్తూ తమ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారన్నారు. ఆటలు స్కూల్ సమయంలోనైనా ఆడవచ్చు కానీ.. స్కూల్ సమయంలో గ్రంథాలయానికి రావడానికి సమయం అనుకూలించదన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులంతా చక్కగా సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారి టి.తిరుపతమ్మ, గ్రంథాలయ హెల్పర్ నాగలక్ష్మిదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఎన్నికల నిఘా వేదిక పులివెందుల నియోజకవర్గం కో-ఆర్డినేటర్ నాగేంద్ర

ప్రజాశక్తి - వేంపల్లె

ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలు నిర్భ యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల నిఘా వేదిక పులివెందుల నియోజకవర్గం కో-ఆర్డినేటర్ నాగేంద్ర, మండల కో-ఆర్డినేటర్ జ్యోతి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ మంచి పాల కులను ఎన్నుకోవాలని కోరారు. డబ్బులకు ఆశపడి ఓటును అమ్ముకోరాదని సూచించారు. ఒకసారి ఓటును అమ్ము కోవడం వల్ల అయిదేళ్లపాటు బాధపడాల్సి వస్తుందని వివరిం చారు. రాజకీయ నాయకులకు భయపడకుండా ఓటు వేయా లని సూచించారు. ఓటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొనేందుకు ఎన్నికల సంఘం అన్ని చర్యలు తీసుకుందని తెలి పారు. ఓటు స్లిప్‌ల కోసం ఏ రాజకీయ నాయకుడి దగ్గరకు వెళ్లాల్సిన పనిలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులే ఇంటి వద్దకు వచ్చి ఇస్తారన్నారు. స్లిప్పు అందనివారు 1950కు మెసేజ్ చేస్తే 15 నిమిషాల్లో వారు ఇంటివద్దకే వచ్చి స్లిప్ ఇస్తారని చెప్పారు. సమావేశంలో ఎన్నికల నిఘా వేదిక సభ్యులు శంకర్, మౌలా, నాగరాజు, ప్రసాద్, నిఖిల్, శివారెడ్డి, బాలాజీ పాల్గొన్నారు.

బిజెపి కూటమికి ఓటు వేయకండి

- జాతీయ మాల మహానాడు అధ్యక్షులు మనోహర్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలను వేధించే బిజెపి కూటమికి ఓటు వేయవద్దని జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు మనోహర్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగ ళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్ని కల్లో ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలు మరోమారు వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రానికి మరో మారు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే దళి తులు, క్రిస్టియన్లు, ముస్లింలు, బిసి ప్రజలు ప్రశాంతంగా బతకగలరని అన్నారు. సొంత ప్రయోజనాల కోసం ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులు పోటీ చేస్తున్నారని విమర్శిం చారు. నాణ్యమైన విద్య, వైద్యం, మంచినీరు అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరువరాదన్నారు. దేశంలో దళితులపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఓడించాలన్నారు. సమా వేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లూరి గంగన్న, జిల్లా అధ్యక్షుడు తప్పెట లాజర్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జాతీయ మాలమహానాడు అధ్యక్షుడు మనోహర్

యువకుడు అదృశ్యం

ముద్దనూరు : ఉప్పలూరు గ్రామానికి చెందిన గౌకనపల్లె ఉమాపతిరెడ్డి అనే యువకుడు అదృశ్యమైనట్లు సిఐ దస్తగిరి తెలిపారు. ఈనెల 5న సాయంత్రం ఇంటినుంచి మోటర్‌సైకిల్‌లో వెళ్లి ఇంటికి రాలేదన్నారు. పక్క గ్రామాల్లో, బంధువుల ఇళ్లల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో ఉమాపతిరెడ్డి తండ్రి వెంకటసుబ్బారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి-కడప సిటీ

విద్యతోనే ఉన్నత శిఖరాలు చేరుకోవాలని రిటైర్డు ఫారెస్ట్ కన్జర్వేటర్ బాదుషా పేర్కొన్నారు. మంగళవారం కడప నగరం ఎర్రముక్కపల్లిలోని దూదేకుల భవన్‌లో పది, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక, సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెన్త్, ఇంటర్ విద్యార్థులు ఐఎఎస్, ఐపిఎస్ వంటి లక్ష్యాలను నిర్ధశించుకుని ముందుకు సాగాలన్నారు. సివిల్స్ ఉద్యోగాల ద్వారా సమాజానికి సేవ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఇటువంటి అవకాశాలను దక్కించుకోవడానికి అరహరం శ్రమించాల్సి ఉంటుందనే సంగతిని గ్రహించాలన్నారు. అనంతరం 28 మంది ఉత్తమ ప్రతిభావంతులకు రూ.1000 చొప్పున ప్రోత్సాహకాల్ని అందజేశారు. తర్వాత అయిల్ మిల్ ఓబులేష్, ఉపాధ్యాయులు అజ్మతుల్లా మాట్లాడుతూ విద్యార్థులు చదువులే లోకంగా ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువులే ఆస్తిగా పరిగణించాలని సూచించారు. విద్య ద్వారానే నైపుణ్యాలు అలవడతాయన్నారు. ఇటువంటి నైపుణ్యాలే ప్రపంచ పురోగమనానికి మార్గ నిర్దేశనం చేస్తున్నాయని గమనించాలని తెలిపారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన విద్యకు ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రోత్సాహకాల్ని పెంచుతామన్నారు. విద్య విషయంలో తనకు తానే పోటీ పడి చదవాలని చెప్పారు. ప్రణాళికాబద్ధంగా చదవడం ద్వారా ఆశించిన లక్ష్యాలను సునాయాసంగా చేరుకోవచ్చని తెలిపారు. అనంతరం రిటైర్డు ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఏటా ఇటువంటి ప్రోత్సాహకాల్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

జగన్‌ను గద్దె దించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

నిరుద్యోగ యువతను మోసం చేసిన జగన్‌ను గద్దె దించాలని టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్ పిలుపునిచ్చారు. మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులను, విద్యార్థులను నిండా ముంచిందని పేర్కొన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని, ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులు దులుపుకొన్నారని చెప్పారు. కనీసం ప్రయివేట్ కంపెనీలను ప్రోత్సహించి వాటి ద్వారా అయినా ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వం, వైసివి నాయకుల కమిషన్ల కక్కుర్తితో ప్రయివేట్ కంపెనీలను రానీకుండా కట్టడి చేస్తున్నారని చెప్పారు. చదువుకునే యువత, చదువు పూర్తయి ఉద్యోగ వేటలో ఉన్న విద్యార్థులు, నిరుద్యోగులు వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ నగర అధ్యక్షులు అనిల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ విశ్వనాథ్, లోకేష్, సురేష్, సాయి పాల్గొన్నారు.



మృతి చెందిన గొర్రెలను పరిశీలిస్తున్న సర్పంచ్, పశువైద్యులు

కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి

ప్రజాశక్తి-కలకడ

కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి చెందిన సంఘటన సంబేపల్లి మండలంలో చోటు చేసుకుంది. అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం ఎస్.సోమవారం పంచాయతీ సోమవారం గ్రామానికి సమీపంలో ఉన్న శ్రీ పాలి కొండమ్మ ఆలయం సమీపంలో గొర్రెల దొడ్డిలో మాజీ సర్పంచ్ పాల వెంకటరమణ సోదరుడు సుధాకర్‌కు చెందిన 15 గొర్రెలపై కుక్కలు దాడి చేసి చంపి వేసినట్టు తెలిపారు. ఈ దాడిలో పది గొర్రెల వరకు గాయాలు పాలైనట్లు తెలిపారు. కుక్కల దాడిలో గొర్రెలు చనిపోయిన విషయం తెలుసుకున్న గుట్టపల్లి సర్పంచ్ చిదంబరరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రవీంద్రనాయుడు, పశువుల వైద్యాధికారిణి రెడ్డి ధ్యానలు పరిశీలించారు. మృతి చెందిన గొర్రెలకు సంబంధించి నివేదికలను కలెక్టర్‌కు పంపించి నష్ట పరిహారానికి సహకరిస్తామని రైతుకు హామీ ఇచ్చినట్లు చిదంబ రెడ్డి తెలిపారు.

మదనపల్లిని జిల్లా కేంద్రం చేయడమే లక్ష్యం

-కాంగ్రెస్ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లి

చరిత్ర కలిగిన మదనపల్లి ని జిల్లా కేంద్రంగా చేయడమే నా రాజకీయ కర్తవమని కాంగ్రెస్ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థాని పుంగనూరు రోడ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లికి చరిత్రలో విశిష్ట స్థానం ఉందన్నారు. భారతదేశంలోని అతిపెద్ద రెవిన్యూ డివిజన్ మదనపల్లి అన్నారు. అంతేకాక మొట్టమొదట మదనపల్లి ఆరోగ్యవరంలో టిబికి వ్యాక్సిన్ కనుక్కోవడం జరిగిందన్నారు. ఎమ్ఎల్ఎల్ ఆస్పత్రి, ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేసుకొని వైద్య రంగంలో మైలురాయిగా నిలిచిందన్నారు. మన జాతీయ గీతానికి మదనపల్లి బిటి కళాశాలలో బానికట్టడం జరిగిందన్నారు. జిడ్డు కృష్ణమూర్తి స్థాపించిన రిషివ్యాలీ కూడా ఇక్కడే ఉందన్నారు. జిల్లా కావాల్సిన సబ్ కలెక్టర్ కార్యాలయం, డిఎస్‌పి కార్యాలయం, ఇతర శాఖల కార్యాలయాలు భవనాలతో పాటు విస్తీర్ణం కలిగిన స్థలం ఉందన్నారు. జిల్లా కేంద్రం కాకుండా రెండు పార్టీలు అడ్డుకున్నాయని ఇలాంటి పార్టీలకు బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని కోరారు.

అందమైన చేతిరాతపై ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-రాయచోటి

జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో విజ్ఞాన్ స్కూల్ నందు ఏర్పాటుచేసిన సమ్మర్ క్యాంప్ నందు పిల్లలకు ఉచితంగా అందమైన చేతిరాత పై శిక్షణ ఇస్తున్నట్లు కాలిగ్రఫీ నిపుణులు రెడ్డన్న పేర్కొన్నారు. అందమైన చేతిరాత పిల్లల మేధస్సు అభివృద్ధికి, మంచి మార్కులు పొందడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. సమ్మర్ క్యాంప్‌లో భాగంగా ఏర్పాటు చేసిన చేతిరాత పై శిక్షణ వలన పిల్లల చేతిరాతలో మంచి మార్పు వచ్చినట్లు తెలిపారు .పిల్లలందరూ శ్రద్ధగా నేర్చుకుంటున్నారని అన్నారు. అనంతరం డాన్స్ మాస్టర్ శివ ఆధ్వర్యంలో పిల్లలకు దేశభక్తి పాటలపై నృత్య శిక్షణ ఇచ్చారు. పిల్లలందరూ చాలా ఉత్సాహంగా నేర్చుకున్నారు.పిల్లలకు శారీరక, మానసిక ఉల్లాసం కలిగించడానికి నృత్య శిక్షణ బాగా ఉప యోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు బయా రెడ్డి, రామయ్య ,రెడ్డన్న , వినయ్,ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.



చేతిరాతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రెడ్డెన్న

అకాల వర్షం.. రైతులకు తీవ్ర నష్టం

ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె



నిమ్మనపల్లి :నేలరాలిన టమోటా పంటను చూపుతున్న రైతు



నేలరాలిన టమోటాను చూపుతున్న రైతు

అకాల వర్షం కారణంగా గాలివాన, వడగళ్ల బీభత్సంతో టమోటా, మామిడి పంట రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. సోమవారం రాత్రి వడగళ్లతో కూడిన అకాల వర్షం కురవడంతో గత మూడు నెలల నుంచి ఎండ వేడిమితో అల్లా డుతున్న ప్రజలకు కొంత ఉపశమనం కలిగినా టమాటా, మామిడి పంట రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. మండలంలోని వెంగం వారిపల్లె పంచాయతీలో ఉద్యానవన పంటలను రైతులు అధికంగా పండిస్తూ వస్తున్నారు. సోమవారం రాత్రి గాలివాన బీభత్సం, వడగండ్ల వర్షంతో సఖిబండవారి పల్లెకు, జంగం వారిపల్లెకు చెందిన టమోటా రైతులు గంగాధర, గఫూర్ సాబ్, జి.శ్రీనివాసులు, శివశంకర్ రెడ్డి, నారాయణరెడ్డి, సుధాకర్ రెడ్డిలకు చెందిన కోత దశలోని టమోటా పంట దెబ్బతిని రైతుకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. మరోవైపు ఈసారి మామిడి దిగుబడి అంతంతమాత్రంగానే ఉన్నా, గాలివాన బీభత్సం కారణంతో మామిడి కాయలు కూడా నేలరాలాయని రైతులు ఆవేదన చెందారు.సచివాలయ ఉద్యానవన సహాయకులు జయ కృష్ణవేణికి రైతులు సమాచారం అందించడంతో వారు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి సుమారు పది ఎకరాల వరకు పంట నష్టం వాటిల్లినట్టుగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిపారు. పంట నష్ట వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, ప్రభుత్వం ద్వారా వారిని ఆదుకోవడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. **కలికిరి** : గాలివాన భీభత్సవంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండలంలోని గుట్ట పాలెం, కలికిరి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో గాలివానతో పాటు ఉరుములు, మెరుపులు రావడంతో ప్రజ లు భయాందోళనకు గురయ్యారు. గాలివానకు బొప్పాయి, టమోటా, మామిడి చెట్లు నేలకొరిగాయి. ఈసారి అరకొరగా కాసిన మామిడికాయలు సైతం గాలివానకు పూర్తిగా నేల రాలాయని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ప్రధానంగా పండించే బొప్పాయి పంట గాలివానకు ధ్వంసం కావడంతో బొప్పాయి రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. సంవత్సర కాలంగా వర్షం కోసం ఎదురు చూస్తున్న రైత న్నలకు సోమవారం కురిసిన వర్షంతో కొంత ఉపశమనం లభించిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

'మిట్స్'లో ప్రొటోటైప్ ఛాలెంజ్ 2.0 ఏర్పాటు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ముఖ్య అతిథి డాక్టర్ కిరణ్ కుమారి

ప్రజాశక్తి-మదనపల్లి

అంగళ్ళు సమీపంలోని మదనపల్లె 'మిట్స్' కళాశాలలోని ఐఐసి సెల్ వారు ప్రొటోటైప్ ఛాలెంజ్ 2.0ను ఏర్పాటుచేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగుళూరు చెందిన రెవ యూనివర్సిటీ ఇండస్ట్రీ ఇంటరాక్షన్ సెంటర్ డీన్ డాక్టర్ కిరణ్ కుమారి పాటిల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆలోచనలలో ఎన్నో నూతన అంశాలతో కూడిన టెక్నాలజీ డెవలప్మెంట్‌లు జరుగుతాయని అన్నారు. వాటిలో కొన్నింటిని తీసుకొని వాటికి జీవం పోయడం మనవంతని అన్నారు. ఇతర విద్యార్థులతో భాగస్వామ్యం చేయగలగితే, మీ డిజైన్ వెర్షన్‌ల ప్రోటోటైప్‌లను సృష్టించడం సులభతరం అవుతుందని తెలిపారు. దశ లక్ష్యం, ఆలోచనలను ప్రయత్నించడం, వారు నిజ జీవితంలో ఎలా కనిపిస్తారో చూడటం, ఇతరుల నుంచి అభిప్రాయాన్ని పొందడం, ప్రోటోటైప్‌ను రూపొందించడం, వాటి పై అవగహన పెంచుకోడంలో ఇలాంటి ప్రోటోటైప్ ఛాలెంజ్ సహాయపడుతుంది అన్నారు. కార్యక్రమంలో 110 మంది విద్యార్థులతో 26 టీమ్‌లు పాల్గొన్నాయి. ఎలక్ట్రిక్ వాహనం, మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 3డి ప్రింటింగ్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్‌లో విద్యార్థులు తమ నమూనాలను ప్రదర్శించారు. జ్యూరీ సభ్యులు వారి నమూనాలను విశ్లేషించి పదివలు విలువైన నగదు బహుమతిని అందించారు. తమ కళాశాల నుండి కొంతమంది విద్యార్థులు తమ కంపెనీని ప్రారంభించారని, మరియు వారి సిఐఎన్‌ను పొందడం ద్వారా అధికారికంగా నమోదు చేసుకున్నారని అన్నారు. డిపిఐటి డీప్ టెక్నాలజీ, ఎడ్యుకేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో స్టార్టప్‌లను నమోదు చేసిందని, విద్యార్థులు ఒక్కొక్కరికి ఐదువేలు నగదు బహుమతి అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఐసి కో-ఆర్డినేటర్ డాక్టర్ అరుళ్ కుమార్ పాల్గొన్నారు.

కురుబల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-మదనపల్లి

కురుబల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారిస్తానని మదనపల్లి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి షాజహాన్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక శ్రీరామ కల్యాణ మండపంలో కురబల ఆత్మీయ సమావేశం బెల్లేరెడ్డి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా షాజహాన్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా వెనుకబాటు ఉందన్నారు. గతంలో టిడిపి ఆవిర్భావం నుంచి కురబలు ఇతర బిసిలు టిడిపిలో కొనసాగడం ఎంతో గర్వకారణం అన్నారు. రాజకీయ చైతన్యముతోనే కురబల్లో అభివృద్ధి ప్రారంభమైందన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే బిసిల కోసం ప్రత్యేక చట్టం తీసు కొస్తామన్నారు. కురుబలకు 50 సంవత్సరాలకే పింఛన్ కార్య క్రమాన్ని ఏర్పాటు చేస్తామని, మదనపల్లిలో బైపాస్ రోడ్డు పక్కన కమ్యూనిటీ భవనానికి 20 కోట్ల స్థలంతో పాటు నిధులు కూడా అందిస్తామని చెప్పారు. కర్ణాటకలో కురుబ సామాజిక వర్గం అన్ని రంగాల్లో ముందు ఉందని అన్నారు. కురుబలకు టిటిడి బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పిస్తామని చంద్రబాబు చెప్పారని అన్నారు. ఇవన్నీ సాధించడానికి రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాటకొండ బాబురెడ్డి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు దొరస్వామి నాయుడు. నిమ్మనపల్లి రాజన్న, కప్పల శ్రీరాములు , కప్పల వెంకటరమణ, ఎంపిటిసి బల్లె హారతి, డివి. రమణ, లాయర్ మనోహర్‌కు కురువ సంఘం అధ్యక్షులు ఆర్‌కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



షాజహాన్‌బాషాకు గొర్రె పిల్లను బహుకరిస్తున్న కురుబలు

ఉద్యోగులకు బస్సు సౌకర్యం కల్పించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-రాయచోటి

సార్వత్రిక ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులకు బస్సు సౌకర్యం ఏర్పాటుచేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్,జాబిర్ పేర్కొన్నారు. 12న ఉద్యోగులకు కేటాయించిన నియోజకవర్గం కేంద్రాలకు చేరుకోవటానికి ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం 13న రాత్రి తిరిగి వారి స్వస్థలాలకు చేరుకోవటానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారిని కోరారు. జిల్లాలో దూర ప్రాంతాలకు ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఎన్నికల విధులు కేటాయించడం వల్ల వారు ప్రయాణం చేయడానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. జిల్లా లోని అన్ని నియోజకవర్గ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది కొరకు ప్రత్యేకంగా తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు రెమ్యునరేషన్ చెల్లించాలని, ఎండ తీవ్రత దృష్ట్యా ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. డ్యూటీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని, విధులు నిర్వహించే కేంద్రాలలో తగిన వసతులు కల్పించాలన్నారు.

ఐటిఐలో జాబ్ మేళా

తంబళ్లపల్లె : మండలంలోని టిఎన్‌వి ఎస్‌ఆర్‌ఎన్ ప్రభుత్వ ఐటిఐలో శిక్షణ పొంది నటువంటి విద్యార్థులకు ఎస్‌ఎస్‌సి, ఇంటర్, డిప్లమా, డిగ్రీ పాసైన విద్యార్థులకు మంగళవారం ప్రభుత్వ ఐటిఐ లో జాబ్ మేళా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళా హాజరైన విద్యార్థులు పలు రకాల కంపెనీలకు అందోనీ కంపెనీలకు 22మంది విద్యార్థులు ఎంపి కయ్యారని తెలిపారు. రేడియేంట్ కంపె నీలకి12 మంది, ముసశి కంపెనీలకు ఏడు గురు, ,గ్రీం టేక్ కంపెనీకి ఐదుగురు మొత్తం 46 మంది విద్యార్థులు ఎంపిక య్యారని తెలిపారు.

సంక్షేమ పథకాలు అందకుండా చంద్రబాబు అడ్డుకున్నారు

ప్రజాశక్తి-మదనపల్లి

రాష్ట్ర ప్రజలకు అందాల్సిన సబ్సిడీ పథకాలలోని నగదును ప్రజలకు అంద కుండా టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు అడ్డుకున్నారని మదనపల్లి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాల డబ్బులు అంద కుండా చేసిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది పెడుతున్న టిడిపికి రేపు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని మరొకసారి ఆదరించాలని కోరారు. మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా ఉన్న పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు డాక్టర్ ఎవి.సుబ్బారెడ్డి, లియాఖత్‌ఆలీ, ఈశ్వర్, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో 'సిఎన్ఆర్'ప్రభంజనం

పీలేరు : తిరుపతి ఎస్‌వి యూనివర్సిటీ విడుదల చేసిన 5వ సెమిస్టర్ ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారని సిఎన్ఆర్ డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ చింతల విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కాలేజీ డిగ్రీ బిబిఏ శ్రేణి స్వాతి 9.45, గిరిజ 9.12, లోకేశ్వరి 8.94 బీకాం శ్రేణి కవిత 8.94, చరణ్ 8.66, సాహిర 8.65, బిజెడ్సి శ్రేణి యశస్విని 8.93, ఋషశ్రీ 8.83, భరత్ 8.81, ఎంపీసీఎస్ శ్రేణి గీతాంజలి 8.94, అశ్వాక్ 8.87, సాయి మహిత 8.56 గ్రేడ్ పాయింట్లు సాధించారని ఆయన తెలిపారు.